

19 వ వసంతంలోకి ...
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
శనివారం 8 నవంబర్ 2025



# విన్నకోటకు మంచినీటి కష్టాలు



గుడ్లవల్లేరు నవంబరు 7 మేజర్ న్యూస్: మండలంలోని విన్నకోటలో ప్రజలు మంచినీటి సమస్యతో ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో దాదాపు 4వేల మంది జనాభా నివశిస్తున్నారు. గ్రామ పంచాయితీ మంచినీటి పథకానికి చెందిన ఫిల్టర్ బెడ్లు, పైపులైన్లు అస్తవ్యస్థంగా ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మంచినీరు కలుషితమవటంతో వడకట్టుకుని తాగుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం వాడుక నీటికి కూడా ఉపయోగపడని ఈ కలుషిత నీరే తమకు దిక్కుగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో కనీసం మంచినీటి బావులు గాని, చేతి పంపులు గాని లేకుండా పోయాయని వాపోతున్నారు. ఇక తప్పనిసరి పరిస్థితుల్లో గ్రామ పంచాయితీ మంచినీటి చెరువు నీరే దిక్కుగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఎన్నిసార్లు తమ అభ్యర్ధనను మొరపెట్టుకున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆరోపిస్తున్నారు. వెంటనే చెరువులో కలుషిత నీటిని మార్చాలని కోరుతున్నారు. పైపులైన్లు, కుళాయిలకు రిపేర్లు చేయించాలని

2



# వందేమాతరం స్ఫూర్తితో..

## వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలి



- విద్వాంసులు నుంచి విప్లవకారుల వరకు ఈ గేయం కదిలించింది
- వందేమాతరం స్ఫూర్తి పథంలో యువత ముందడుగు వేయాలి
- దేశభక్తిని, జాతీయతా భావనను పెంపొందించుకోవాలి
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్

**ఎన్‌టీఆర్ జిల్లా, నవంబర్ 07, మేజర్ న్యూస్ :** దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్లాది భారతీయుల్లో వందేమాతరం గేయం స్ఫూర్తి నింపిందని.. విద్వాంసులు నుంచి విప్లవకారుల వరకు ఈ గేయం కదిలించిందని, వందే మాతరం స్ఫూర్తితో వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర వైద్య ఆరో గ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ, మిగతా 2లో...

# ప్రాధాన్య రంగాల రుణ మద్దతుపై దృష్టిపెట్టండి

- బడుగుబలహీన వర్గాలకు చేయూతనివ్వాలి
- తలసరి ఆదాయం, జీడీడీపీ వృద్ధిలో భాగస్వాములుకావాలి
- జిల్లాలో స్మార్ట్ వ్యవసాయానికి ప్రాధాన్యతనిస్తున్నాం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు




వివరాలు 2లో

# సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ప్రతి వారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తాం..
- రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బృందావన థియేటర్ పక్కన గల నియోజకవర్గ టీడీపి కార్యాలయంలో మంత్రి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ఓపిగ్గా ఆలకించిన ఆయన వారి సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రతి వారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. వచ్చిన అర్జీలను సమస్యలను బట్టి సంబంధిత అధికారులకు పంపించి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తున్నామన్నారు. నేడు శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మిగతా 2లో...

# ఏఐ ఆవిష్కరణలతో డిజిటల్ పరివర్తనను వేగవంతం చేసిన రుసల్

RUSAL

**విజయవాడ, నవంబర్ 07, మేజర్ న్యూస్ :** ప్రపంచంలోని అతిపెద్ద అల్యూమినియం ఉత్పత్తిదారులలో ఒకటైన రుసల్, దాని డిజిటలైజేషన్ ప్రయాణంలో రెండు ముఖ్యమైన ఆవిష్కరణలను అమలు చేసింది, కార్యాచరణ సామర్థ్యం, ఉత్పత్తి నాణ్యతను మెరుగుపరచడానికి కృత్రిమ ఇంటెలిజెన్స్ (ఏఐ)ని ఉపయోగించుకుంది. సమర్థవంతమైన కంటైనర్ నియంత్రణ కోసం రుసల్ యొక్క ఇంజనీరింగ్ విభాగం అభివృద్ధి చేసిన ఏఐ-ఆధారిత సాంకేతికత ఒక ప్రధాన ఆవిష్కరణ, ఇది తుది ఉత్పత్తులను లోడ్ చేయడానికి టెర్మినల్ నుండి కంటైనర్లను పంపడానికి అవసరమైన సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. ఈ సాంకేతికత టెర్మినల్ యొక్క వర్చువల్ జంటను సృష్టించడంపై కేంద్రీకృతమై ఉంది, ఇక్కడ అధిక-ఖచ్చితమైన స్థాన వ్యవస్థలు, యంత్ర దృష్టి కంటైనర్లను గుర్తించి ట్రాక్ చేస్తాయి. అల్యూమినియంతో లోడ్ కావడానికి వేచి ఉన్న అన్ని కంటైనర్ల స్థానం, గుర్తింపు సంఖ్యలను సిస్టమ్ నమోదు చేస్తుంది. ఈ ప్రాజెక్ట్ ప్రారంభించే ముందు, కంటైనర్లు క్రమపద్ధతిలో నిర్వహించబడలేదు, వాటి స్థానాలు నమోదు చేయబడలేదు, తరచుగా అవసరమైన కంటైనర్లను కనుగొనడంలో ఆలస్యం, టెర్మినల్ త్రూపుట్‌పై ప్రభావం చూపుతాయి. లోడింగ్ కోసం కంటైనర్‌ను గుర్తించడం, సిద్ధం చేయడం గతంలో సగటున 30 నిమిషాలు పట్టిందిబీ కొత్త సాంకేతికత ఈ వ్యవధిని బాగా తగ్గిస్తుంది. దాని లాజిస్టిక్స్ ఆవిష్కరణలకు సమాంతరంగా, ప్రపంచ కార్యకలాపాలతో రష్యా ప్రధాన కార్యాలయం కలిగిన కంపెనీ, దాని నాణ్యత నియంత్రణ ప్రక్రియలను గణనీయంగా మెరుగుపరచడానికి ఏఐని అమలు చేసింది. కంపెనీ ఇప్పుడు అల్యూమినియం ఇంగోట్‌ల సూక్ష్మ నిర్మాణ విశ్లేషణ కోసం కృత్రిమ మేధస్సును ఉపయోగిస్తుంది. ఈ యాజమాన్య సాంకేతికత అవసరమైన విశ్లేషణ సమయాన్ని అనేక గంటల నుండి కేవలం 15 నిమిషాలకు తగ్గిస్తుంది, ఇది ప్రధాన సమయాన్ని ఆదా చేసే ప్రయోజనాన్ని అందిస్తుంది. ఈ సామర్థ్యం పెరుగుదల నాణ్యత నియంత్రణ విధానాలను క్రమబద్ధీకరిస్తుంది, పునరావృతమయ్యే మాన్యువల్ పనుల అవసరాన్ని తగ్గిస్తుంది. డిజిటల్ లాజిస్టిక్స్, అధునాతన నాణ్యత విశ్లేషణపై రుసల్ దృష్టి భారీ పరిశ్రమలో కృత్రిమ మేధస్సు యొక్క సంభావ్య, ఆచరణాత్మక అనువర్తనాలను ప్రోత్సహించడంలో డిజిటలైజేషన్ పోషించే కీలక పాత్రను ప్రదర్శిస్తుంది. సంక్లిష్టమైన, సమయం తీసుకునే ప్రక్రియలను అత్యంత ఖచ్చితమైన, వేగవంతమైన డిజిటల్ పనులుగా మార్చడం ద్వారా, రుసల్ అల్యూమినియం ఉత్పత్తిలో కార్యాచరణ నైపుణ్యానికి కొత్త బెంచ్‌మార్క్‌ను నిర్దేశిస్తుంది.

# 9న మిర్యాల వెంకట్రావు వర్ధంతి



**విజయవాడ మేజర్ న్యూస్ :** కార్తీక మాసం సందర్భంగా పిల్లా వెంకటేశ్వరరావు టీం సభ్యులు పిల్లా శ్రీదేవి, లోబిశెట్టి భాస్కరరావు, గద్దం లక్ష్మారావు, లంకా రాంబాబు శుక్రవారం ఓ ప్రకటనలో అన్ని కాపు సంఘలకు, సంఘ నాయకులు, నాయకురాలకి ముందుగా అందరికీ కార్తీక మాసం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాపునాడు వంగవీటి మోహన రంగా వేసిన విత్తనం అప్పుడున్న పెద్దలు, మిరియాల వెంకట రావు, పిల్లా వెంకటేశ్వరరావు, అప్పుడు ఉన్నది ఒకే కాపు సంఘం ఇప్పుడు 200 కాపు సంఘాలు తయారయింది అని పేర్కొన్నారు. పిల్లా వెంకటేశ్వరరావు చనిపోయి నాలుగు సంవత్సరాలు అవుతుంది ఇంతవరకు ఏ కార్యక్రమంలో గానీ వన భోజనాలలో గాని పిల్లా వెంకటేశ్వర రావు పేరే మర్చిపోయినారు. ఆదివారం 9వ తారీకు బందర్ రోడ్ విజయ్ కృష్ణ సూపర్ బజార్ పైన అమరావతి కన్వెన్షన్ హాల్ లో స్వర్గీయ మిర్యాల వెంకట్రావు వర్ధంతి కార్యక్రమంను రాయల్ సేన ఈశ్వర్, కూనపరెడ్డి రమేష్ వారి మిత్రబృందం ఆధ్వర్యంలో కార్యక్రమం జరుపుతున్నారు. ముందుగా రాయలసేన ఈశ్వర్ కి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. ఎందుకంటే ఇంతవరకు పిల్ల వెంకటేశ్వరరావుని వారి కాపు సంఘాన్ని వాడుకున్నారే గాని ఇప్పుడు వరకు ఇంతవరకు ఏ కార్యక్రమం జరిగినా ఆయన ఫోటో ఇంతవరకు ఎవరు పెట్టలేదు. వీరు మిరియాలు వెంకట్రావు 11వ వర్ధంతి కార్యక్రమం అందరితోపాటు పిల్లా వెంకటేశ్వరని స్మరిస్తూ వారి ఫోటో పెట్టినందుకు చాలా సంతోషం వేసింది. ఈ కార్యక్రమానికి పిల్లా వెంకటేశ్వరరావు కాపు సంఘం, సంఘం నాయకులు నాయకురాలు అందరు పార్టీలకు అతీతంగా పాల్గొన్ని ఈ కార్యక్రమాని జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నామని తెలిపారు.

# ప్రపంచంలోని మొదటి టెలీసర్జన్ కన్సోల్ 'ఎస్ఎస్ఐఐ మంత్రాసన్' ప్రారంభం

**విజయవాడ, నవంబర్ 7, మేజర్ న్యూస్ :** ఆధునిక సర్జికల్ రోబోటిక్ టెక్నాలజీ వికాసకుడు ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్, రోబోటిక్ సర్జరీని ప్రపంచమంతా సులభతరంగా మార్చేందుకు పని చేస్తున్న సంస్థ మరోసారి ఇన్నోవేషన్ పరిమితులను అధిగమిస్తూ ప్రపంచంలోనే మొదటి టెలీసర్జన్ కన్సోల్ ఎస్ఎస్ఐఐ మంత్రాసన్‌ను ఆవిష్కరించింది. 'మంత్రాసన్' అనేది ప్రపంచంలోనే మొదటి పూర్తిగా ఇంటిగ్రేటెడ్, ఆర్గోనోమిక్, పోర్టబుల్ టెలీసర్జరీ కన్సోల్. ఇది రిమోట్ ప్రెసిషన్‌తో రోబోటిక్స్ రంగంలో విప్లవాత్మక మార్పును సూచిస్తుంది. ఒక ప్రత్యేక శస్త్రచికిత్స నిపుణుడి ఆఫీస్ నుంచి టెలీసర్జన్ కన్సోల్ జాగ్రత్తైన కన్ఫిగరేషన్ ద్వారా సరళతగా విస్తరించవచ్చు. టెలీసర్జరీ కోసం మొత్తం ఆపరేటింగ్ రూమ్‌ను కన్సోల్‌తో అనుసంధించాల్సిన అవసరం ఉండకపోవచ్చును. రోబోటిక్ టెక్నాలజీ ఈ విజ్ఞాన సర్జికల్ కేర్ లో కీలకమైనదై నిలవబోతుంది, దీనివల్ల నిపుణ శస్త్రచికిత్సకులు చిత్తశుద్ధితో, కాంపాక్ట్, సెల్ఫ్‌కంటైన్డ్ రోబోటిక్ సిస్టమ్ ద్వారా దూరస్థంగా ఆపరేషన్ నిర్వహించగలరు. ముఖ్యంగా ఈ సిస్టమ్ భారతదేశంలో డిజైన్, తయారీ చేయబడింది. ఈ సందర్భంగా ఎస్ఎస్ ఇన్నో వేషన్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు, చైర్మన్ డాక్టర్ సుధీర్ శ్రీవాస్తావ్ మాట్లా డుతూ టెలిసర్జన్ కన్సోల్‌తో ఆధునిక సర్జికల్ కేర్‌ను అందరికి సులభతరంగా చేసుకోవాలని ఒక అడుగు వేశామన్నారు. మంత్రాసన్ టీఎస్పీ ద్వారా చూపిస్తున్నారు. భారతీయ ఇన్నోవేషన్ శస్త్రచికిత్స నిపుణుల నైపుణ్యాన్ని ప్రపంచంలో ఏ ఎక్కడికైనా తీసుకువెళ్తూ హెల్త్‌కేర్ డెలివరీలో మార్పు తీసుకువచ్చే విధంగా కన్సోల్ చిన్న పరిమాణం కలిగి ఉండటంతో సర్జన్ తమ ఆఫీస్ నుంచి తేలికగా టెలిసర్జరీ చేయగలరన్నారు. ఇక టెలిసర్జరీకి మొత్తం ఆపరేటింగ్ రూమ్ లేదా మొత్తం మంత్రా సిస్టమ్ అవసరం ఉండదన్నారు. కన్సోల్ చిన్న ఫుట్‌ప్రింట్, సెల్ఫ్-కంటెన్డ్ చెయిర్ వచ్చి ఇది చాలా ఫలప్రదంగా తయారయ్యిందని చెప్పారు. అన్ని ఎలక్ట్రానిక్స్ చెయిర్ లో ఇప్పటికే నిర్మించబడ్డాయన్నారు. సర్జన్ 3డీ వీక్షణ కలిగిన లైట్‌వెయిట్ గ్లాసెస్ వేసి, రోబోటిక్ సిస్టమ్‌ను రిమోట్ నుంచి నియంత్రించేందుకు మాగ్నెటిక్ సెన్సార్-ఆధారిత కంట్రోల్ ఉపయోగిస్తారని పేర్కొన్నారు. ఇది ఒక గొప్ప విజయం అన్నారు. ఎందుకంటే, ఈ టెలిసర్జరీ చిన్న యూనిట్ను ఎక్కడైనా పెట్టవచ్చు న్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విశ్వా శ్రీవాస్తావ్, సీఈఓ (ఏపీఏసీ), ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్, డాక్టర్ లలిత్ మలిక్, చీఫ్ కార్డియాక్ సర్జన్, జైపూర్ మణిపాల్ హాస్పిటల్, డాక్టర్ సోమశేఖర్, ఎస్పి, చైర్మన్, మెడికల్ అడ్వైజరీ బోర్డ్, ఎస్టర్ డీఎం హెల్త్‌కేర్ (జీసీసీ & ఇండియా), డాక్టర్ వెంకటేష్, కన్సల్టెంట్ కొలొరెక్టల్ & రోబోటిక్ సర్జన్, అపోలో హాస్పిటల్స్ తదితరులు పాల్గొన్నారు.



## సుగమ్ రిన్ భుగ్తాన్ యోజన పేరిట ఐడిబిఐ బ్యాంక్ ప్రత్యేక ఓటీఎస్ పథకం

IDBI BANK

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఐడీబీఐ బ్యాంక్ తన రికవరీ ప్రయత్నాలను పెంచడానికి "సుగమ్ రిన్ భుగ్తాన్ యోజన అనే ప్రత్యేక వన్ టైమ్ సెటిల్మెంట్ పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం 2022 మార్చి 31 వరకు వర్గీకరించబడిన రిటైల్ ఎన్పీఏలను కవర్ చేస్తుంది. రుణగ్రహీతల వారీగా మొత్తం గ్రాస్ ప్రిన్సిపల్ అవుట్‌స్టాండింగ్ రూ.5 లక్షలు, అంతకన్నా ఎక్కువ, రూ.5 కోట్ల వరకు, పథకంలో పేర్కొన్న ఇతర అర్హత ప్రమాణాలకు లోబడి ఉంటుంది. ఈ చొరవ ఎన్పీఏలుగా వర్గీకరించబడిన, పథకం నిబంధనల ప్రకారం వారి బకాయిలను సెటిల్ చేయడానికి సిద్ధంగా ఉన్న రుణగ్రహీతలకు చట్టపరమైన చర్యలను నివారించడానికి అవకాశాన్ని అందిస్తుంది.

## కాలిఫోర్నియా బాదంపప్పులతో రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ



**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రతి సంవత్సరం నవంబర్ 14న జరుపుకునే ప్రపంచ మధుమేహ దినోత్సవం, మధుమేహం గురించి అవగాహన మెరుగుపరచటం, అందరికీ అందుబాటులో ఉండే సంరక్షణ ప్రాముఖ్యతను వివరించటం లక్ష్యంగా పెట్టుకుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడంలో సమతుల్య ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. ప్రోటీన్, అసంతృప్త కొవ్వులు, డైటరీ ఫైబర్‌తో సహా 15 ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉన్న బాదంతో మీ రోజును ప్రారంభించడం ఆరోగ్యకరమైన రీతిలో రక్తంలో చక్కెర నియంత్రణకు సహాయపడుతుంది. న్యూఢిల్లీలోని ఫోర్టిస్-సి-డిఓసి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ డయాబెటిస్, మెటబాలిక్ డిసీజెస్, ఎండోక్రినాలజీలో ప్రొఫెసర్, చైర్మన్ డాక్టర్ అనూప్ మిశ్రా నేతృత్వంలోని ఇటీవలి అధ్యయనంలో, ప్రీడయాబెటిస్, ఊబకాయంతో బాధపడుతున్న ఆసియా భారతీయులలో భోజనానికి ముందు బాదం వినియోగం రక్తంలో చక్కెర నియంత్రణను గణనీయంగా మెరుగుపరిచిందని కనుగొంది. మీ రోజును కొన్ని బాదంలతో ప్రారంభించడం, శక్తి స్థాయిలను మెరుగుపరచడంలో, సంతృప్తిని ప్రోత్సహించడంలో, ప్రాసెస్ చేసిన ఆహారాలపై ఆధారపడటాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని న్యూట్రిషన్ అండ్ వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** ది 08.11.2025, శనివారం ఉదయం 08:30 గంటల నుండి 11.30 గంటల వరకు 33కెవి/11 కెవి కృష్ణలంక విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తులు, మైంటెనెన్సు నిమిత్తము విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని విజయవాడ టౌన్, ఏపీసీపీడీసీయల్, కార్యనిర్వాహక ఇంజనీర్ పి.రవీంద్ర బాబు తెలిపారు. సరఫరా నిలుపు ప్రదేశాలు : రాణిగారితోట, నెహ్రూనగర్, గౌతమీ నగర్, ద్వారకానగర్, శంకర్ మఠం ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున ఆ ఏరియాలలోని విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించవలసిందిగా కోరుచున్నాము.

## నిడమానూరులో ఉత్తరాంధ్రవాసుల భవన నిర్మాణానికి పరిమి కుటుంబం నుండి రూ.1.5 లక్షల విరాళం



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** నిడమానూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పరిమి రమేష్ స్మారకార్థంగా, ఆయన సతీమణి పరిమి గోవర్ధనా, కుమారుడు పరిమి వంశీ, కోడలు పరిమి సింధూర సమాజ సేవా భావంతో ముందుకు వచ్చారు. ఇటీవల ఉత్తరాంధ్రవాసుల సంఘానికి భూమి దానం చేసిన పరిమి కుటుంబం, ఇప్పుడు ఆ భూమిపై నిర్మించబడుతున్న ఉత్తరాంధ్రవాసుల భవనం నిర్మాణ పనుల కోసం రూ.1.5 లక్షల విరాళాన్ని అందించారు. ఈ విరాళాన్ని గన్నవరం సమన్వయ కర్త మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ సమక్షంలో, ఉత్తరాంధ్రవాసుల కమిటీకి స్వయంగా పరిమి వంశీ అందజేశారు. భవనం నిర్మాణం త్వరితగతిన పూర్తి అయ్యేలా ఈ నిధులు వినియోగించబడనున్నాయి. గ్రామాభివృద్ధి, సామాజిక ఐక్యత పట్ల పరిమి కుటుంబం చూపుతున్న అంకితభావం స్థానిక ప్రజలు, కమిటీ సభ్యులు, సామాజిక వర్గాలచే ఘనంగా ప్రశంసించబడింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సీలం రంగారావు, శ్రీ పరిమి విష్ణు,బొప్పన కృష్ణ, ఉత్తరాంధ్రవాసుల కమిటీ సభ్యులు, అనేక మంది గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.



## వందేమాతరంకు వందనాలు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వందేమాతరం గేయం కు నూటఏభై ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా కృష్ణా విశ్వవిద్యాలయంలో విద్యార్థులు సామూహికంగా ఆలపించారు. 150 ఏళ్లు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా కృష్ణా విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల్లో వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యములో నిర్వహించిన కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య కె.రాంజీ పాల్గొని వందేమాతరం గేయ విశిష్టతను తెలియచేస్తూ జనగణమన గీతం తరువాత దేశంలో భక్తిభావాన్ని పెంచిన గేయం వందేమాతరం అన్నారు. ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యములు మేనేజ్మెంట్ విభాగంలో వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమలలో డా. ఎం బాబురెడ్డి, డా. ఎం శ్రావణి, డా. పద్మజ, డా. శేషారెడ్డి, దుర్గాప్రసాద్, పిడి పి గోపి, విద్యార్థులు పాల్గొన్నారు.

## కళాశాలలో వందేమాతరం గీతాలాపన చేస్తున్న విద్యార్థులు



**మొవ్వ మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో వందేమాతరంకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కళాశాల సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బి శివ నాగేశ్వరరావు అధ్యక్షతన వందేమాతర గీతాలాపన చేశారు. అనంతరం వందేమాతరం ఉద్యమం యొక్క ప్రాముఖ్యతను కళాశాల ఎకనామిక్స్ లెక్చరర్ డాక్టర్ జి సురేష్ బాబు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం.సుందరావు, డాక్టర్ ఎల్ వి కృష్ణారావు, డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, సత్యనారాయణ మూర్తి, డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ రజనీకాంత్, జి.కరుణ, డాక్టర్ వై సునీత, జగదాంబిక, ఫిజికల్ డైరెక్టర్ ఎం.మణి ప్రసాద్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 'వందేమాతరం' 150 సం.ల స్ఫూర్తికి మా వందనం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** 1875 నవంబర్ 7 న బంకించంద్ర ఛటర్జీ "వందేమాతరం" జాతీయ గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని మననం చేసుకుంటూ శుక్రవారం గుడ్లవల్లేరు పంచాయతీ ఆవరణలో జాతీయ జెండాలు చేతపట్టిన మండల, పంచాయతీ అధికారులు, సిబ్బంది వందేమాతరం గీతంను ఆలపించారు. ఈ సందర్భంగా బంకించంద్ర ఛటర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసిన గుడ్లవల్లేరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎండి ఇమ్రాన్, పంచాయతీ కార్యదర్శి ఎజెవెల్ నరసింహా రావులు మాట్లాడుతూ వందేమాతరం గీతంను మొదటగా బంగదర్శన్ అనే సాహిత్య పత్రిక బకించంద్ర ఛటర్జీ నవల ఆనందమఠంలో ప్రచురించబడిన ఈ పవిత్ర గీతం మన స్వాతంత్ర్య సమరయోధులలో రగిలించిన ఐక్యతా భావనే మనందరికీ ఆదర్శమని, ఆ స్ఫూర్తితో మన భావితరాల కోసం, వారి అభివృద్ధికోసం కలిసి పనిచేద్దాం అంటూ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ శానిటరీ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్, సిబ్బంది శ్రీనివాసరావు, నాగరాజు, సచివాలయ సిబ్బంది జ్యోతి జయరాం, శానిటేషన్ నిర్వాహకులు మురాల నరేష్, డ్వాక్రా మహిళలు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడంలో

# 'వందేమాతరం' గేయానిది గొప్ప పాత్ర







**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడంలో 'వందేమాతరం' గేయానిది గొప్ప పాత్రని విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. జాతీయ గేయం 'వందేమాతరం'కి 150 సంవత్సరాలు పూర్తయ్యాయిన సందర్భంగా శుక్రవారం ఉదయం 'వందేమాతరం' గీతం పూర్తి రూపాన్ని సమూహంగా ఆలపించే కార్యక్రమంను విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడంలో, వారిలో దేశభక్తిని నింపడంలో 'వందేమాతరం' గేయానిది గొప్ప పాత్ర అని, 'వందేమాతరం' నినాదంతో బ్రిటిష్ పాలకులకు భారతీయులు ఎదిరించారని అన్నారు. బంకించంద్ర ఛటర్జీ రాసిన 'వందేమాతరం' గేయానికి 150 సంవత్సరాలు పూర్తైన నేపథ్యంలో ఏడాది పొడవునా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, నవంబర్ 7, 2025 నుంచి 2026 నవంబర్ 7 వరకు దేశవ్యాప్తంగా సంవత్సరం పొడవునా కార్యక్రమాలు నిర్వహించనున్నారన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ (జనరల్) ఏ.రవీంద్రరావు మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో కోర్టులో చంద్రశేఖర్ అజాద్‌కు 16 కొరడాల దెబ్బల శిక్ష విధించగా, తనపై పడుతున్న ఒక్కొక్క దెబ్బకు వందే మాతరం అంటూ ఆ పోరాటయోధుడు అరిచాడంటే ఆ నినాదం స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతగా ప్రభావం చూపిందో అర్థం చేసుకోవచ్చు అని అందరిలో స్ఫూర్తినింపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహదేవ్ అప్పాజీరావు, మరుపిళ్ళ రాజేష్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి. సత్యకుమారి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి వెంకటనారాయణ, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, విఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## అందరూ కలిసికట్టుగా భారత దేశ ప్రగతికి, అభివృద్ధికి పాటుపడాలి...

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వందేమాతరం జాతీయ గీతం స్ఫూర్తితో అందరూ కలిసికట్టుగా భారత దేశ ప్రగతికి,అభివృద్ధికి పాటుపడాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు, ఉద్యోగులకు పిలుపునిచ్చారు. వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ జాతీయ పతాకం ముంగిట జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ ఎం. నవీన్, సహాయ కలెక్టర్ పర్వీన్ జాహిద్ లతో కలిసి జాతీయ పతాకం చేతబూని వందేమాతరం గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ వందేమాతరం గీతం రచించి ఈరోజుకు 150 సంవత్సరాలు అయిందన్నారు. వందేమాతరం గీతం స్ఫూర్తినిచ్చే శక్తివంతమైన గీతమన్నారు. ఒకే సంస్కృతి ఒకే భాష మాట్లాడే వారిలో ఐక్యత పెంపొందాలనే ఉద్దేశంతో స్వాతంత్ర సమరయోధులు బంకించంద్ర చటర్జీ వందేమాతర గీతాన్ని రూపొందించారన్నారు. రాష్ట్ర ఆధారంగా గాని, భాష ఆధారంగా గాని లేదా ఏ ఇతర ఆధారంగా





గాని ఎటువంటి విభేదాలు లేకుండా భరతమాత ముద్దుబిడ్డలుగా అందరము కలిసిమెలిసి భారతదేశ ప్రగతి, అభివృద్ధికి పాడుపడదామన్నారు. చరిత్రను ఒకసారి గుర్తు చేసుకుంటే 1905 సంవత్సరంలో బ్రిటిష్ వైస్రాయ్ లార్డ్ కర్జన్ బెంగాల్ రాష్ట్రాన్ని తూర్పు, పశ్చిమ బెంగాల్ గా విభజించారన్నారు. ఈ విభజనను వ్యతిరేకిస్తూ దేశంలో చాలా ఉద్యమాలు చేశారన్నారు. ఆ సమయంలో వందేమాతరం గీతం చాలా ప్రసిద్ధి చెందిందన్నారు. విడిపోయిన బెంగాల్‌ని కలపడానికి వందేమాతర గీతం అందరికీ స్ఫూర్తినిచ్చిందన్నారు. మనందరికీ మాతృభూమి భరతమాత అనే భావంతో ఈ గీతం వ్రాశారన్నారు. వందేమాతర గీతం రాజకీయ విప్లవం, చరిత్రలో ఒక మలుపు తీసుకొచ్చిందన్నారు. మనందరం కూడా ఒకే దేశంలో ఉన్న ప్రజలమనే భావనతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, డిఎస్ఓ మోహన్ బాబు డి టి డబ్ల్యూ ఓ ఫణి ధూర్జటి, సమాచార శాఖ డిడి వెంకటేశ్వర ప్రసాద్, వ్యవసాయ శాఖ ఏడి మణిధర్, కలెక్టరేట్ ఏవో రాధిక తదితర అధికారులు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# 'వందేమాతరం' గేయం స్ఫూర్తి పరిఢవిల్లాలి

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయులు రాసిన వందేమాతరం, స్వాతంత్ర్య సమరయోధులకు ప్రేరణనిచ్చిన ఓ అగ్నిగీతమని, ఈ జాతీయ గీతం దేశ భక్తిని, ఏకత్వాన్ని, త్యాగస్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని, 'వందేమాతరం' గేయం స్ఫూర్తి ప్రజల్లో నిత్యం పరిఢవిల్లాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. దేశ కీర్తిని, ఐక్యతను పెంపొందిస్తున్న చిరతరమైన వందేమాతరం గేయానికి 150 ఏళ్లు నిండిన సందర్భంగా మైలవరంలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయులు చిత్రపటానికి పూలమాలలు చేసి శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మన జాతీయ గేయం 'వందే మాతరా'న్ని 1875 నవంబరు 7న అక్షయ నవమి శుభవేళ బంకించంద్ర ఛటర్జీ రచించారు. మాతృభూమిని కీర్తించే ఈ గేయం దేశ ఐక్యత, ఆత్మగౌరవ స్ఫూర్తికి కవితాత్మక వ్యక్తీకరణ అని, అనతికాలంలోనే ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా నిలిచిందన్నారు. మనకు స్వాతంత్ర్యం తెచ్చిన వీర స్వహుతుల త్యాగాలను స్మరించుకునేందుకు, ఈ గీతం పవిత్రతను మరింతగా పూజించేందుకు ఈ



150 ఏళ్ల సంస్మరణోత్సవం ఎంతో ముఖ్యమన్నారు. భరతమాతకు వందనం చేసే ఈ గీతం, దేశ నిర్మాణంలో ప్రతి భారతీయుడికి నూతనోత్సాహం నింపాలని ఆకాంక్షించారు. వందేమాతరం అనేది కేవలం ఒక నినాదం కాదు, మన భారతీయుల ఔన్నత్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే తలమానికంగా ఆంధ్రప్రదేశ్ విద్యారంగం

**● ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ● విజయవాడలో అలెన్ విద్యా కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి**






**విజయవాడ మేజర్ న్యూస్ :** దేశంలో ప్రతిష్టాత్మకమైన సంస్థగా పేరుగాంచిన అలెన్ విద్యా సంస్థ బ్రాంచ్‌ని ఆంధ్రప్రదేశ్లో విజయవాడ, విశాఖలో నెలకొల్పడం అభినందనీయమని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడలోని వివాంత హోటల్లో జరిగిన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై సంస్థ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకురావడంలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని పేర్కొన్నారు. వివిధ జాతీయ అంతర్జాతీయ సంస్థలు తమ బ్రాంచ్లను నెలకొల్పడంలో ప్రధాన భూమిక పోషిస్తున్నాయని తెలిపారు. డీసీపీ కేజీవి సరితా, అలెన్ ఆంధ్ర అండ్ తెలంగాణ సమన్వయకర్త సీతారాం నందూరి, వైస్ ప్రెసిడెంట్ అండ్ జోనల్ హెడ్ మహేష్ యాదవ్, టీఎన్ హెడ్ సంతోష్ సింగ్, తెలంగాణ హెడ్ సౌరభ్ తివారీ హాజరయ్యారు. అతిథులతో కలిసి అలెన్ విజయవాడ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇతర నగరాల్లోని అలెన్ తరగతి గది కేంద్రాలకు హాజరు కాలేని విద్యార్థులకు అధిక-నాణ్యత విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో అలెన్ కెరీర్ ఇన్స్టిట్యూట్ క్రమంగా విస్తరిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్లోనే కాకుండా భారతదేశం అంతటా అత్యంత ప్రముఖ, విద్య-కేంద్రీకృత నగరాల్లో విజయవాడ ఒకటిగా నిలుస్తుందని చెప్పారు. విజయవంతమైన భవిష్యత్తులను నిర్మించడానికి అంకితభావంతో ఉన్న కుటుంబాలు, విద్యార్థులకు అలెన్ విద్యా నైపుణ్య సంప్రదాయాన్ని విస్తరించడమే మా లక్ష్యం" అని వివరించారు. 1988న నెలకొల్పిన అలెన్ కెరీర్ ఇన్స్టిట్యూట్ ప్రైవేట్ లిమిటెడ్ నేడు భారతదేశంలోని 24 రాష్ట్రాలు. 4 కేంద్రపాలిత ప్రాంతాలు, 7 అంతర్జాతీయ ప్రాంతాలలో కలిపి 72 నగరాల్లో స్టడీ సెంటర్ల ద్వారా విద్యా బోధన చేస్తోందన్నారు. ఈ సంస్థ 300 పైగా తరగతి గది క్యాంపస్లను నిర్వహిస్తుండగా, 400 కన్నా ఎక్కువ నగరాల్లో పరీక్షా కేంద్రాలను కలిగి ఉందని తెలిపారు. గత 16 ఏళ్లలో, 27 మంది అలెన్ విద్యార్థులు ఇంజనీరింగ్, వైద్య విద్య ప్రవేశ పరీక్షలలో అఖిల భారత స్థాయిలో 1వ ర్యాంక్ సాధించారని చెప్పారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వసంత

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** నూతన వధూవరులను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆశీర్వదించారు. మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు బేతపూడి యేసు సోదరుడు పెద్ద నరసయ్య కుమారుడు బేతపూడి అఖిల్ కుమార్, గమ్య వివాహం ఇటీవల జరిగింది. ఈ వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, శుక్రవారం జి.కొండూరు గ్రామంలోని వారి నివాసానికి విచ్చేసి, నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## సీపీ కార్యాలయంలో వందేమాతర గీతాలాపన



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు, "వందే మాతరం" రచించి 150 సం.లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈరోజు పోలీసు కమిషనర్ వారి కార్యలయంలో పోలీసు కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు ఆద్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది కలిసి దేశభక్తి గీతం "వందేమాతరం"ను ఏకస్వరంగా ఆలపించారు. అనంతరం సిబ్బందిలో జాతీయత భావాన్ని, ఐక్యతను మరింత పెంపొందేలా చేసింది. భారత్ మాతా కి జై...అంటూ పోలీస్ అధికారులు, సిబ్బంది నినాధాలు చేశారు. ఈ సందర్భంగా నగర పోలీసు కమిషనర్ మాట్లాడుతూ........ "వందేమాతరం అనేది దేశభక్తి యొక్క నినాదం మాత్రమే కాదు, అది మన మనసుల్లో దేశమంటే ఏమిటో గుర్తుచేసే శక్తి." "వందేమాతరం అనేది కేవలం ఒక గీతం కాదు, అది భారతీయుల మనసుల్లో దేశభక్తిని మేల్కొలిపిన ఆత్మీయ నినాదం. 1875 నవంబర్ 7న మహాకవి బంకించంద్ర ఛటర్జీ రాసిన ఈ గేయం తొలిసారిగా ఆయన రచించిన 'ఆనంద్ మఠ్' నవలలో ప్రచురితమైంది. ఈ గీతం స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్లాది భారతీయులలో ఆత్మవిశ్వాసాన్ని, త్యాగస్ఫూర్తిని నింపింది" అన్నారు. "వందేమాతరం అనేది మన దేశం పట్ల ఉన్న గౌరవం, ప్రేమ,, సేవాస్ఫూర్తికి ప్రతీక. ప్రతి భారతీయుడు ఈ గీతం యొక్క స్ఫూర్తిని అర్థం చేసుకుని దేశ సేవలో భాగస్వామిగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, అడ్మిన్ డి.సి.పి. కె.జి.వి.సరిత, ఇన్స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది, సి.పి.ఓ. పరిపాలనా విభాగ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మకుట శ్రీ గోల్డ్ & డైమండ్ షోరూం





**విజయవాడ మేజర్ న్యూస్ :** నగరంలో శుక్రవారం గవర్నర్‌పేటలోని జైహింద్ కాంప్లెక్స్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మగుడశ్రీ గోల్డెన్ డైమండ్స్ జ్యువెలరీ షోరూమ్‌ను ప్రముఖ సినీ తారలు నిధి అగర్వాల్, ఈషా రెబ్బ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హీరోయిన్లు రిబ్బన్ కట్ చేసి, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వారిని చూసేందుకు పెద్ద సంఖ్యలో నగరవాసులు తరలిరావడంతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది. తమ చేతుల మీదుగా షోరూమ్‌ను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని, విజయవాడ అంటే తమకెంతో మక్కువ అని ఈ సందర్భంగా హీరోయిన్లు పేర్కొన్నారు. ప్రారంభోత్సవం అనంతరం షోరూమ్‌ను సందర్శించిన తారలు, ఆభరణాల తయారీ విధానాన్ని, ధరలను అడిగి తెలుసుకున్నారు. షోరూమ్ నిర్వాహకులు వెంకట నాగ అరవింద్ మాట్లాడుతూ ఎవరూ ఇవ్వని విధంగా ప్రత్యేక ఆఫర్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యం గా, చోకర్లు, గొలుసులపై 1.99% వేస్టేజీ, ప్లెయిన్ జ్యువెలరీపై 2.99% వేస్టేజీ,, 100% జ్యువెల రీని స్టోన్ మైనస్ చేసి 5.99% వేస్టేజీకే ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే, ఇతర ఆభరణాలను కూడా ప్లస్ 5.99% వేస్టేజీకే అమ్మటం జరుగుతుందని పేర్కొన్నారు. మకుట శ్రీ గోల్డెన్ డైమండ్స్‌లో 2 గ్రాముల నెక్లెస్ దగ్గర నుండి 200 గ్రాముల హారం వరకు, పచ్చి, కుందన్, నక్షి, బాంబే ఆంటిక్, హైదరాబాద్ ఆంటిక్ వంటి ఏ టు జెడ్ ఫ్యాన్సీ డిజైన్స్‌తో సహా అన్ని రకాల జ్యువెలరీ అందుబాటులో ఉన్నాయని నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో షోరూం నిర్వాహకులు జగన్మోహన్రావు, వెంకట ఆనంద్, పి.సుబ్బు, శివ సురేంద్రబాబు, అన్నం ఆదిత్య వర్మ తదితరులు పాల్గొన్నారు.



## గొల్లపూడిలో ఘనంగా ఆచార్య ఎన్.జి.రంగా జయంతి

**నివాళులర్పించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ప్రపంచ రైతాంగ ఉద్యమనేత, ఆచార్య ఎన్.జి రంగా జయంతిని విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.జి రంగా విగ్రహానికి మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఆచార్య ఎన్.జి రంగా చేసిన సేవలను వివరించారు. భారత స్వాతంత్ర్య సమరయోధునిగా, జాతీయ వాదిగా, పార్లమెంటు సభ్యునిగా, రైతు నాయకునిగా రంగా విశేష సేవలు అందించేందుకు కృషి చేశారని అన్నారు. విలక్షణమైన రైతు ఉద్యమాలను సాగించి 1936లో భారతీయ కిసాన్ సభను స్థాపించారన్నారు. రైతుల క్షేమానికి ప్రత్యేక ఉద్యమాలు చేశారన్నారు. 1933లో రైతు కూలీల ఉద్యమానికి నేతృత్వం వహించారు.రైతు కుటుంబాల అభివృద్ధికి, భూ సమస్యలపై ఎన్.జి.రంగా దేశవ్యాప్తంగా చైతన్యం తెచ్చారని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఆయన సేవలు స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం యువజన అధ్యక్షులు నియామకం





**పెడన, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో యాదవ సంఘాన్ని బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు సంఘం నియోజకవర్గ బాధ్యులు కొలుసు చందు యాదవ్ శుక్రవారం తెలిపారు. ఇందులో భాగంగా నియోజకవర్గం అధ్యక్షుని తోపాటు నాలుగు మండలాలకు కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ముందుగా నాలుగు మండలాలకు యాదవ సంఘ యువజన అధ్యక్షులను నియమిస్తున్నట్టు చెప్పారు. పెడన నియోజకవర్గ యువజన సంఘం అధ్యక్షునిగా జొన్నలగడ్డ ఆంజనేయులు (అంజి) నియమితులయ్యారు. బంటుమిల్లి మండలం మల్లేశ్వరం గ్రామానికి చెందిన అంజి గత కొంతకాలంగా సంఘంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నాడు. అలాగే పెడన మండలానికి సంబంధించి దండుబోయిన గణేష్ ను యువజన సంఘం అధ్యక్షునిగా నియమించారు. ఇతను కూడా గత కొంత కాలంగా సంఘంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నాడు. సామాజికపరంగా యాదవులను చైతన్యపరచటమే తమ ఉద్దేశం అని వీరు తెలిపారు. పలువురు యాదవ సంఘీయులు వీరిని అభినందించారు.

## పేదలకు సత్వరమే సీఎంఆర్ఎఫ్ ఆర్థికసాయం

**మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన ఆర్థిక సాయాన్ని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ శుక్రవారం చెక్కులు, ఎల్.ఓ.సీల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు. మైలవరం నియోజకవర్గ పరిధిలోని 32 మందికి రూ.29,90 లక్షల రీ ఎంబర్స్ మెంట్ చెక్కులు, 23 మందికి రూ.41.10 లక్షలు ఎల్.ఓ.సిల రూపంలో ఆర్థికసాయం తాజాగా మంజూరైంది.మైలవరం, గొల్లపూడిలోని ఎమ్మెల్యే కార్యాలయాల్లో, (ఎల్.ఓ.సి)లను, చెక్కులను సీఎం చంద్రబాబు నాయుడు సందేశ పత్రాలను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ నుంచి సత్వరం ఆర్థికసాయం అందుతుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




### భూమికి జీవం రబీ లో నవధాన్యాల సాగు

**రెడ్డిగూడెం నవంబర్ 7, మేజర్ న్యూస్:** మండల పరిధిలో గల రంగాపురం రైతు సేవా కేంద్రం వద్ద ప్రకృతి వ్యవసాయం విభాగం నవధాన్యాలు కిట్లు తయారు చేయడం జరిగిందని 9 రకాలు విత్తనాలు కలిపి ఒక కిట్ 6 కిలోల మోతాదులో తయారు చేయడం జరిగిందని మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్ తెలిపారు. ఆయన మీదుగా రైతులకి అందజేయడం జరిగింది. వరి కోతల తర్వాత నవధాన్యాలు చల్లడం వల్ల భూమిలో జీవం ఉంటుందని రైతులందరూ వేసుకోవాలని తెలిపారు. మండల టీమ్ లీడర్ మహేష్ రెడ్డి మాట్లాడుతూ ఒక్కో ఎకరానికి 12 కేజీల మోతాదు నవధాన్యాలు రబీ లో వేసుకొని 45 రోజుల తర్వాత పశువుల మేతగా వాడుకోవచ్చు లేదా భూమి లో కలియదున్నవచ్చు ఇలా చేయడం వలన భూసారం పెరుగుతుందని తెలిపారు. మోడల్ మేకర్ రాణి మాట్లాడుతూ ఈ రబీ సీజన్లో రైతులు కొరకు నవధాన్యాలు కిట్లు బయో రిసోర్స్ సెంటర్ లో అందుబాటులో ఉంచామని కావలసినవారు సంప్రదించమని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, వి హెచ్ ఏ భూపతి, ప్రకృతి వ్యవసాయ మండల టీం లీడర్ మహేష్ రెడ్డి, మోడల్ మేకర్ రాణి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, పాల్గొన్నారు.

### వృద్ధులు, దివ్యాంగుల కోసం వీల్ చైర్ వితరణ

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 13.00 గంటల వరకు ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నిర్వహించారు. ఈ నేపథ్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో అధికారులకు తమ సమస్యలను ఫిర్యాదుల రూపంలో చెప్పుకోవడానికి వచ్చే భాధితులలోని వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం రెడ్ క్రాస్ సొసైటీ వారు ఒక వీల్ చైర్ ను పోలీస్ కమీషనరేట్ కు వితరణ చేయడం జరిగింది. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ సమరం, వైస్ చైర్మన్ వెలగ జోషి, కార్యదర్శి చిట్టిబాబు శుక్రవారం పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలోని ఫిర్యాదుల స్వీకరణ కేంద్రం వద్ద పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబుకి వీల్ చైర్ ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. కే.జి.వి సరిత, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ సమరం, వైస్ చైర్మన్ వెలగ జోషి, కార్యదర్శి చిట్టిబాబు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



### మార్కెట్ యార్డ్ సర్వసభ్య సమావేశం

**పెడన, మేజర్ న్యూస్ :** వ్యవసాయ మార్కెట్ యార్డ్ సర్వసభ్య తొలి సమావేశం చైర్పర్సన్ భీముని అనంతలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ మేరకు ఈ సర్వసభ్య సమావేశానికి అధికారులు సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ అభివృద్ధి రైతుల సంక్షేమ దిశగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి సమగ్ర ప్రణాళిక రూపొందించుకుని కూటమి ప్రభుత్వ హయాంలో మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో సెక్రటరీ మురళీకృష్ణ కార్యాలయ సిబ్బంది డైరెక్టర్లు తదితరులు ఉన్నారు.



### రాష్ట్రస్థాయి పోటీలకు మంగళాపురం జడ్పీ విద్యార్థులు

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయి పోటీలకు చల్లపల్లి మండలం మంగళాపురం జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 4న గుడివాడ స్టేడియంలో అథ్లెటిక్స్, 6న గూడూరు జడ్పీహైస్కూల్లో సాఫ్ట్బాల్, బేస్బాల్ జిల్లాస్థాయి పోటీలు జరుగ్గా, మంగళాపురం జడ్పీ విద్యార్థినీ, విద్యార్థులు వివిధ కేటగిరీ ల్లో 13 మంది ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎం పికైనట్లు హెచ్ఎం వి.వి.రమణ తెలిపారు. రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు విసు కొండలో, సాఫ్ట్బాల్ పోటీలు పశ్చిమ గోదావరి జిల్లాలో, బేస్బాల్ పోటీలు కర్నూలు జిల్లాలో జరుగుతాయన్నారు. ఎంపికైన క్రీడాకారులను, శిక్షణ ఇచ్చిన పీఈటీ సిహెచ్.రామకృష్ణ, గోపీకృష్ణలను ఇన్చార్జి హెచ్ఎం బి.వి.సుబ్బారావు, ఉపాధ్యాయులు అభినందించారు.



# ప్రజాదర్బారుకు అనుహ్యస్పందన



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ప్రజాసమస్యల పరిష్కార వేదికగా నిర్వహించిన 'ప్రజాదర్బారు'కు అనుహ్యస్పందన లభించింది. మైలవరం పట్టణంలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బారులో స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. నాలుగు గంటలకు పైగా నిర్విరామంగా వినతులను స్వీకరించారు. ప్రజల సమస్యలను ఓపికగా విని వారి సమస్యల పరిష్కారం కోసం ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రజాదర్బార్ వేదికలో అన్నిశాఖల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ఇక్కడకు వచ్చే సమస్యలను నెల రోజుల వ్యవధిలో పరిష్కరిస్తామన్నారు. అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. ప్రజా సమస్యలకు మొక్కుబడిగా కాకుండా నాణ్యతతో కూడిన పరిష్కారం లభించాలని అన్నారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం ఎక్కడికక్కడ బాధ్యతతో పని చేయాలన్నారు. సమస్యల మూలాలను గుర్తించి శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం నిలబెడుతుందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు, రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని అన్నారు. శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బారులో పోలీసు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్యుత్తు, రహదారుల అభివృద్ధి, వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. వాటిలో సమస్య తీవ్రతను బట్టి వెంటనే పరిష్కరించే అవకాశం ఉన్నవాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నిధుల మంజూరుతో ముడిపడిన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. మరికొన్ని సమస్యలపై సమగ్రంగా విచారించి తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వులు రాగానే ఇళ్లస్థలాల మంజూరు చర్యలు తీసుకుంటామని చెప్పారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), తదితరులు పాల్గొన్నారు.



### మండల పరిషత్ కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన

**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా పమిడిముక్కల మండల పరిషత్ కార్యాలయం లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వందేమాతరం పూర్తి గేయాన్ని ప్రజా ప్రతినిధులు, మండల పరిషత్ అధికారులు, సిబ్బంది ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాసాని వేద సుప్రజ, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, ఎంపీడీవో వీర్ల సీతారామరాజు, మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షణ అధికారి గోలి రామకృష్ణ, ఏపీవో లక్ష్మారెడ్డి, డిప్యూటీ ఎండిఓ వెంకటేశ్వరరావు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### గాయపడిన వారి కుటుంబ సభ్యులకు పరామర్శ

**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చోరగుడి గ్రామంలో ఇటీవల జరిగిన ఆటో ప్రమాదంలో గాయపడిన వారిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కైలే జ్ఞానమణి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎలమంచిలి గణేష్ బాబు మండల పరిషత్ వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, పార్టీ నాయకులు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



### పెద్ద శివాలయం పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే....



**జగ్గయ్యపేట, నవంబర్ 7, మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీ చంద్రమౌళేశ్వర స్వామి (పెద్ద శివాలయం) దేవస్థానం చైర్మన్గా అన్నపూర్ణ సేవా సమితి వ్యవస్థాపకులు మహంకాళి జయప్రకాష్ ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే కొత్తగా నియమితులైన పాలకమండలి సభ్యులు కూడా ప్రమాణం స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొని దేవస్థానం చైర్మన్, పాలకమండలి సభ్యులను అభినందించారు.. ఈ కార్యక్రమం కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మల్లేశ్వరరావుకు నివాళులర్పించిన జ్ఞానమణి

**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** మండలంలోని గరికపర్రు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోలెం శివ నాగమల్లేశ్వరరావు (చంటి) శుక్రవారం అనారోగ్యంతో మరణించగా ఆ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కైలే జ్ఞానమణి ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగమల్లేశ్వరరావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే మండల పరిధిలోని కళ్లంవారిపాలెం గ్రామంలో ఆటో ప్రమాదం జరిగి గాయపడిన వారి కుటుంబీకులను పరామర్శించి వారి యోగ క్షేమాలు తెలుసుకొని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జ్ఞానమణి తో పాటు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత..

**గన్నవరం, నవంబర్ 7, మేజర్ న్యూస్ :** విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో 33/11కేవీ కేసరపల్లి సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడును. శనివారం ఉదయం 09:00 గంటల నుంచి మధ్యాహ్నం 01:00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు కేసరపల్లి మొత్తం ఏరియా, కేసరపల్లి హౌసింగ్ కాలనీ, జక్కుల నెక్కలం హౌసింగ్ కాలనీ, ఎస్ ఎల్ వి విల్లాస్, వివేన్ పురం కాలనీ, అప్పారావుపేట, అజ్జంపూడి, బుద్దవరం, బూతుమిల్లిపాడు ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును. కావున గృహ వినియోదారులు, వ్యవసాయ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు, పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.



### వైద్య చికిత్సకు ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామం లో ఇటీవల ఆరోగ్యం క్షీణించడంతో గుండె సంబంధిత వ్యాధి తో తీవ్రంగా బాధపడుతున్న పైల రాము కి ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి ఎల్ఓసి నీ మంజూరు చేయించిన ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వాటిని రోగి కుటుంబ సభ్యులకు అందజేశారు. అంబాపురానికి చెందిన పైల రాము భార్యకి ఎల్ఓసి నీ ఇచ్చి, ఆపరేషన్ చేయించమని, జాగ్రత్తలు చెప్పి అక్కడికక్కడే హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి ఏదైనా అవసరం ఉన్న వెనుకాడకుండా ఆపరేషన్ చేయాలని చెప్పటం జరిగింది.ఇందుకు మాకు ఎంతగానో సహకరించిన సిఎం నారా చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు,అంబాపురం గ్రామ తెలుగు యువత అధ్యక్షుడు చల్లగాలి సునీల్ కుమార్ కి, తెలుగుదేశం పార్టీ పెద్దలకు, ఎల్లప్పుడూ ఋణపడి ఉంటాము అని పైల రాము కుటుంబ సభ్యులు తెలియజేసారు.

# పి.వి. ఫణి కుమార్‌కు పలువురు అభినందనలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నిజాయితీ, నైతిక విలువలతో కష్టపడి పని చేసే మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ కు రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి ఇప్పించిన మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ, వల్లభనేని బాలసౌరి, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు, లతోపాటుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల కు 45వ డివిజన్ సచివాలయ, తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసి, పి. వి. ఫణి కుమార్ దంపతులను డివిజన్ సచివాలయం వద్ద అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి 45వ డివిజన్ పెద్దలు అయిన, ఇంజనీర్ ఆర్వీఎస్ మురళీధర్, డాక్టర్ బొల్లా ప్రసాద్ లు మాట్లాడుతూ నీతి నిజాయితీలతో కష్టపడి పనిచేసే మనస్తత్వం కలిగిన పి. వి. ఫణి కుమార్ కు మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు లు గుర్తించి బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ లో రాష్ట్ర డైరెక్టర్ పదవి ఇప్పించినందుకు వారికి, అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఫణి కుమార్ 45వ డివిజన్ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, డివిజన్ ప్రజల అవసరాలను తీర్చే విధంగా డివిజన్లో ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, డివిజన్లోని ప్రతి ఇంట్లో ఫణి కుమార్ ను తమ సొంత మనిషిలా అభిమానిస్తూ డివిజన్ ప్రజల మన్ననలు ఏ విధంగా పొందారో, అదేవిధంగా రాష్ట్రంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా అట్టడుగున ఉన్న వారిని గుర్తించి వారి ఉన్నత స్థితికి ఫణి కుమార్ కష్టపడి పనిచేసి, రాష్ట్రవ్యాప్తంగా మంత్రి కొల్లు రవీంద్ర కు మంచి పేరు తీసుకురావాలని ఫణి కుమార్ కు వారు సూచించారు. 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ,45వ డివిజన్ ప్రజల అభిమానంతోనే ఇంతటి రాష్ట్రవ్యాప్త పదవి దక్కిందని, కష్టపడి పనిచేసి మంత్రి కొల్లు రవీంద్రకు,ఎంపీ, వల్లభనేని బాల సౌరికి, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావుకు మంచి పేరు తీసుకువస్తానని తెలిపారు.మంత్రి కొల్లు రవీంద్ర సహకారంతో డివిజన్లో సబ్ జైల్ డ్రైన్, సాయిబాబా గుడి వద్ద రెండు కల్వర్టర్లు వేయించడం జరుగుతోందని, డివిజన్లో ఇంకా చేయవలసిన పనులు అనేకం ఉన్నాయని, మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావుల సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా కూడా పరిచయాలు పెంచుకుని చంద్రబాబు ప్రవేశపెట్టిన పిఫోర్ విధానం ద్వారా డివిజన్ ను మరింత అభివృద్ధి చేసి, 45వ డివిజన్ ను మచిలీపట్నం నగరంలో ఒక ప్రత్యేక ఆకర్షణ గల డివిజన్ గా అభివృద్ధి, సంక్షేమంతో ముందుకు నడిపిస్తానని డివిజన్ ప్రజలకు ఫణి కుమార్ హామీ ఇచ్చారు. పచ్చదనం పరిశుభ్రత లో భాగంగా డివిజన్ సచివాలయం ముందు ఫణి కుమార్ దంపతులు మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో గంజాల రవికుమార్,కొనకళ్ళ భాను ప్రసాద్, సచివాలయ సిబ్బంది, డివిజన్ తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాలో బుక్ ఏ కాల్ విత్ బిఎల్‌ఓకు సంబంధించి అభ్యర్థనలను వెంటనే పరిష్కరించాలి

**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** జిల్లాలో బుక్ ఏ కాల్ విత్ బిఎల్ఓకు సంబంధించి ఇంకనూ అపరిష్కృతంగాఉన్న 82 ఓటర్ల అభ్యర్థనలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఎన్నికల అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రాష్ట్ర వ్యాప్తంగా బుక్ ఎ కాల్ విత్ బిఎల్ఓ పేరిట ఓటర్ల సౌకర్యం కోసం ఈసీఐ నెట్ ద్వారా నూతన విధానంలో ఒక వేదికను ఏర్పాటు చేశారని కలెక్టర్ వివరించారు.ఆ వేదికకు వచ్చిన అభ్యర్థనలను నిబంధనల ప్రకారం 48 గంటల్లో పరిష్కరించాల్సి ఉందన్నారు. దీనివలన ఓటర్ల అనుభవం పెద్ద ఎత్తున పెరుగుతుందన్నారు. అంతేకాకుండా ఎన్నికల ప్రక్రియలో సమర్థతను పటిష్ట పరుస్తుందన్నారు. జిల్లాలో 7 శాసనసభ నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 99 అభ్యర్థనలు రాగా అందులో ఇప్పటివరకు 16 అభ్యర్థనలు పరిష్కరించడం జరిగిందన్నారు. మిగిలిన 83 అభ్యర్థనలలో ఒకటి అందుబాటులో లేకపోగా మిగిలిన 82 అభ్యర్థనలు అలాగే అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. వాటిని సంబంధిత నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారులు(ఈ.ఆర్.ఓ లు), ఏ ఈ ఆర్ ఓ లు తక్షణమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్లు తమకు సంబంధించిన ఎన్నికల విషయాలపై సమస్యలను బూత్ స్థాయి అధికారులకు బి ఎల్ ఓ లు ఈసీఐ నెట్ ద్వారా కాల్ చేసే సౌకర్యము జిల్లా వ్యాప్తంగా ప్రింటు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రసార సాధనాలు, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.



బుక్ ఏ కాల్ విత్ బి ఎల్ ఓ అవకాశాన్ని ఓటర్లందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎంతో ఉపయోగకరం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. ఇటీవల తుఫానుకు రైతులు నష్టపోకుండా కూటమి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు. శ్రీ వెంకటేశ్వర సొసైటీ ద్వారా కానూరు, తాళ్లపాలెం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించ బడ్డాయని "గోపు" తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా గోపు మాట్లాడుతూ ధాన్యం మద్దతు ధరగా 75 కేజీల బస్తాకు సాధారణ రకం 1777 రూపాయలు గ్రేడ్ ఏ కు 1792 రూపాయలుగా నిర్ణయించబడిందని తెలియజేశారు. కో–ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు గోపు ప్రతాప్ నరేష్ కుమార్, డైరెక్టర్ దీవి మహేష్, చెక్కా నాగరాజు, విఆర్ఓ సుబ్బయ్య దాసు, తాళ్లపాలెం విఏఏ ఫణీంద్ర, జొన్నల బాబురావు గణపాబత్తుల సత్యనారాయణ, చూడామణి, పీతా రాము, బొమ్మిడి ఏడుకొండలు, సత్యనారాయణ బొలిశెట్టి నాని, చిన్నా,గణపాబత్తుల నాగ పాము, నరసింహారావు పుప్పాల గోపయ్య, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## "కాపు సేన" ఆధ్వర్యంలో రేపే కార్తీక వన సమారాధన



**మచిలీపట్నం రూరల్ మేజర్ న్యూస్ :** కాపు యువసేన ఆధ్వర్యంలో, రేపు అనగా ఆదివారం కొండపల్లి ఎస్టేట్స్ లో, కార్తీక వన సమారాధన నిర్వహిస్తున్నట్లు కాపు సంఘ నాయకులు కొట్టె వెంకట్రావు, గల్లా తిమోతి, సాయన శివయ్య,తోట రాజేష్ లు శుక్ర వారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలియజేశారు. గత సంవత్సరం కాపు యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన వనభోజనాలకు 30 వేల మంది కి పైగా హాజరై విజయవంతం చేశారని, ఈ సంవత్సరం కార్తీకమాసంలో కాపు యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వనభోజనాలకు 45 వేల నుండి 50 వేల వరకు విచ్చేస్తారని ఆశిస్తున్నట్లుగా తెలిపారు. పిల్లలకు రకరకాల గేమ్స్, స్త్రీ పురుషులకు ప్రత్యేకంగా టాయిలెట్ సౌకర్యం, చక్కని విందు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా తెలియజేశారు. రాజకీయాలకు అతీతంగా కాపు సంక్షేమం కోసం, కాపుల అభివృద్ధి కోసం, పాటుపడేవారు అందరూ బంధు వులేనని, ప్రత్యేక అతిథులేని వారన్నారు. ఇదే వేదికలో కాపు వివాహ పరిచయ వేదిక కూడా ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలియజేశారు. ఉదయం ఎనిమిది గంటలకు పూజతో ప్రారంభమై, సాయంత్రం ఐదు గంటల వరకు ఆహ్లాదకరమైన చల్లని వాతావరణంలో, కాపుల సమైక్యత చాటుతూ, కార్య క్రమాన్ని రాజకీయాలకు అతీతంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు.

# చల్లపల్లి ఎస్ఐ సుబ్రహ్మణ్యంతో రైతుల వాగ్వాదం





**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** పంట నష్టం నమోదులో చింతలమడ రైతాంగానికి అన్యాయం జరిగిందంటూ ఆ గ్రామరైతులు శుక్రవారం లక్ష్మీపురం పంచాయతీ కార్యాలయం ఎదురుగా ప్రధాన రహదారిపై ట్రాక్టర్ అడ్డుపెట్టి రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. తుఫాను గాలులకు సుంకు రాలిపోయి గింజ పాలుపోసుకునే పరిస్థితి లేదనీ, దిగుబడులు తగ్గిపోతాయనీ, నిలుచున్న పొలాలకు పం టనష్టం నమోదు చేయకపోతే ఎలాగంటూ ప్రశ్నించారు. చింతలమడ చుట్టుప్రక్కల గ్రామాలైన ఘం టసాల మండల పరిధిలోని దాలిపర్రు, దేవరకోట, ఘంటసాల పొలాల్లో నిలుచున్న పొలాలకు పంట నష్టం రాసినప్పుడు తమ గ్రామంలో మాత్రం ఎందుకు రాయలేదన్నారు. తుఫాను గాలులు చిం తలమడలో లేవా అని ప్రశ్నించారు. పంటనష్టం నమోదులో తమకు అన్యాయం జరిగిందనీ, కొన్ని పడి పోయిన చేలను సైతం నమోదు చేయలేదని ఆరోపించారు. రైతులతోపాటు కౌలు రైతులు వ్యవసాయం చేస్తున్నారని వారికి న్యాయం చేయాలంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి పంటనష్టంపై స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. చింతలమడ గ్రామమంతా నష్టపరిహారం నమోదుచేయాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ కొల్లూరు కోటేశ్వరరావు రైతుల వద్దకు వచ్చి మాట్లాడారు.

**రైతులకు పోలీసులకూ వాగ్వాదం**

రహదారిపై అడ్డుగా ట్రాక్టర్ ఉంచి ఆందోళన చేపట్టడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు వెనక్కి మళ్లి లక్ష్మీపురం సెంటరు మీదుగా, హైవే మీదుగా రాక పోకలు సాగించగా, ఆర్టీసీ బస్సులు మాత్రం నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న ఎస్ఐ పిఎస్వి.సు బ్రహ్మణ్యం సంఘటనా ప్రదేశానికి చేరుకున్నారు. ఫోన్లో ట్రాక్టర్ తీయాలని సర్పంచ్కు సూచించి హోం గార్డును అక్కడకు పంపినా స్పందించలేదని ఎస్ఐ ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రయాణికులను ఇబ్బందులుపెట్టకుండా పంచాయతీ ఎదురుగా ఆందోళన చేసుకోవాలి గానీ, రోడ్డుపై ఎలాగంటూ ట్రాక్టర్ను అక్కడి నుంచి తీయించే ప్రయత్నం చేశారు. ఈ దశలో రైతులకు, ఎస్ఐకు వాగ్వాదం జరిగింది. కొద్దిసేపటి తర్వాత ట్రాక్టర్ను రోడ్డుమీద తీసేసి అందరూ రోడ్డుమీద నుంచి పక్కకు వచ్చేశారు.

**సర్పంచ్ ఛాంబర్ లో ఏవోతో రైతుల సమావేశం**

రైతుల ఆందోళన విషయం తెలుసుకున్న ఏవో కె. మురళీకృష్ణ, వీఏఏలతో కలిసి లక్ష్మీపురం వచ్చారు. సర్పంచ్ కొల్లూరు కోటేశ్వరరావు సమక్షంలో రైతులతో భేటీఅయ్యారు. జిల్లా కలెక్టర్, జేడీఏల ఉత్తర్వుల ప్రకారమే తాము నడుచుకున్నామని స్పష్టంచేశారు. పడిపోయిన చేలు రాయలేదని భావిస్తే తెలియచేయాలనీ, తానే స్వయంగా పొలాన్ని సందర్శించి ఉన్నతాధికారులకు నివేదిక పంపుతానని తెలి పారు. దీంతో రైతులు వాగ్వాదానికి దిగారు. చింతలమడకు ఒక ప్రభుత్వం, పక్క మండలాల గ్రామాలకు మరో ప్రభుత్వం ఉంటుందా, అక్కడ రాసినప్పుడు ఇక్కడ ఎందుకు రాయరని ప్రశ్నించారు. ఒక్క వీఏఏ గ్రామమంతా ఎలా తిరిగి పంటనమోదు చేస్తుంది, పడిపోయిన పొలాలు కూడా కొన్ని రాయలేదు, మీరు నమోదు చేసిన జాబితా ఇవ్వండంటూ పట్టుబట్టారు. చుట్టుపక్కల గ్రామాలకు న్యాయం జరిగింది, చింతలమడకు అన్యాయం జరిగిందంటూ రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇతర మండలాల్లో నిలుచున్న పొలాలకు ఎందుకు రాశారో తనకు తెలియదనీ, తాను మాత్రం రూల్ పొజిషన్ ప్రకారమే రాశాననీ, ఈ విషయంలో తానేమీ చేయలేనని ఏవో తేల్చిచెప్పారు. నిబంధనల ప్రకారం పంటనష్టం నమోదులో తప్పులు జరిగితే ఎవరిపొలం నమోదు చేయలేదో స్పష్టంగా తెలియచేస్తే స్వయంగా పరిశీలించి న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ దశలో అసలు ఎవరికి రాశారో జాబితాలు ఇవ్వాలని రైతులు పట్టుబట్టగా, పీడీఎఫ్ వివరాలు తర్వాత అందచేస్తామని ఏవో చెప్పారు.

ఈ విషయమై చాలాసేపు వాగ్వాదం జరిగింది. జాబితాలు ఇచ్చేవెళ్లాలంటూ ఏవోను రైతులు వెళ్లనీయలేదు. సర్పంచ్, నేతలు జోక్యం చేసుకుని సర్దిచెప్పటంతో కొద్దిసేపటి తర్వాత నష్టపోయిన రైతుల పేర్లు రాసుకుని ఏవో, వీఏఏలు వెళ్లారు. తమపట్ల రైతులు అసభ్యకరంగా మాట్లాడుతున్నారనీ, కులాల ప్రస్తావన తీసుకువచ్చి చులకనగా మాట్లాడాల్సిన పనేంటని ఏవో, వీఏఏలు సర్పంచ్ ఎదుట రైతులను నిలదీయగా, ఒకరిద్దరు పరుషంగా మాట్లాడితే తాము క్షమాపణ చెబుతామని పలువురు రైతులు తెలిపారు. చల్లపల్లి సొసైటీ చైర్మన్ బొందలపాటి వీరబాబు, సీపీఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, జనసేన నేత సూదాని నందగోపాల్ తదితరులు రైతులు, అధికారులతో మాట్లాడారు.

